## ఎమ్మెల్యే సమక్షంలో చేరికలు



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతికిరణ్

అల్లాదుర్గం, నవంబర్ 18 : అందోల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ జైత్రయాత్ర మొదలైంది. ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్, బీజేపీ నేతలు క్యూ కట్టారు. తాజాగా అల్లాదుర్గం మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్‌లు కారంగుల నర్సింహారెడ్డి, వెంకట్‌రెడ్డిలకు క్రాంతికిరణ్ గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. రైల్వే బోర్డు సభ్యులు కాశీనాథ్, మాజీ డీసీసీబీ డైరెక్టర్ జైపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహులు, మార్కెట్ కమిటీ చైర్మన్ నవీన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి



రాంపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అల్లాదుర్గం, నవంబర్ 18 : సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి,సంక్షేమం సాధ్యమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లెగడ్డ నర్సింహులు అన్నారు. మండలాల్లోని రాంపూర్‌లో శనివారం బీఆర్ఎస్ అభ్యర్థి క్రాంతికిరణ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ క్రాంతికిరణ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు పవన్, తదితరులు ఉన్నారు.

## బైక్ అదుపుతప్పి మహిళ మృతి

అల్లాదుర్గం, నవంబర్18 : బైక్ అదుపుతప్పి మహిళ మృతి చెందిన సంఘటన 161వ జాతీయ రహదారిపై కాయిదంపల్లి వద్ద చోటు చేసుకుంది. శనివారం ఎస్సై ప్రవీణ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలోని అబ్బెంద గ్రామానికి చెందిన దొండి తుకారాం, భార్య నిర్మల,18 నెలల కొడుకుతో కలిసి బైక్‌పై హైదరాబాద్ నుంచి నారాయణఖేడ్ వైపు వెళ్తున్నారు. కాయిదంపల్లి వద్దకు రాగానే బైక్‌పై వెనుకాల కూర్చున్న నిర్మల (23) చీర కొంగు టైర్‌లో చిక్కుకోవడంతో బైక్ అదుపు తప్పి కిందపడ్డారు. నిర్మల తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. తుకారామ్‌కు స్వల్ప గాయాయ్యాయి.

## పోలీసు కమండ్ కంట్రోల్ రూమ్ పరిశీలన



కంట్రోల్ రూమ్‌ను పరిశీలిస్తున్న జిల్లా పోలీస్ పరిశీలకుడు సంతోష్‌కుమార్ తుకారాం

మెదక్‌రూరల్, నవంబర్18 : జిల్లా పోలీస్ పరిశీలకులు సంతోష్ కుమార్ తుకారాం ఐపీఎస్ డీఐజీ శనివారం జిల్లా ప్రధాన కార్యాలయంలోని పోలీసు కమండ్ కంట్రోల్‌రూమ్‌ను పరిశీలించారు. ఎస్పీ రోహిణి ప్రియదర్శిని కమాండ్ కంట్రోల్ యెక్క పని తీరును వివరించారు. పోలింగ్ శాతం పెరిగే విధంగా ప్రజలు నిర్భయంగా వచ్చి తమ ఓటు ను వినియోగించుకునే విధంగా అధికారులు కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. ఎస్‌బీ. సీఐ సందీప్ రెడ్డి, టీఆర్ఐ నాగేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

# బూటకపు హామీలు నమ్మొద్దు

- కాంగ్రెస్‌ను నమ్మితే అభివృద్ధి కనుమరుగు
- అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్



అచ్చన్నపల్లిలో బీఆర్ఎస్ మానిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్న చంటి క్రాంతి కిరణ్

టేక్మాల్, నవంబర్ 18 : పదేండ్ల పాలనలో సాధించిన ప్రగతిని తిరిగి కనుమరుగు చేయడానికే కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నదని అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ అన్నారు. మండలంలోని చంద్రు తండా, లక్ష్మణ్ తండా,అచ్చన్నపల్లి, హసన్ మహ్మద్‌పల్లి గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ సాధించిన ప్రగతి, రైతుల జీవన విధానం కాంగ్రెస్‌కు నచ్చకనే మోసపూరిత హామీలు ఇస్తున్నదని, హామీలు నమ్మి ఓటు వేస్తే అభివృద్ధి కనుమరుగవుతుందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు పడ్డ కష్టాలు మరువలేనివని గుర్తు చేశారు. తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా, కొన్నేండ్లుగా సాగు చేస్తున్న పోడు భూములను సైతం తిరిగి గిరిజనులకు చెందేలా తెలంగాణ ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని తెలిపారు.

### లంబాడీ నృత్యాలు - బైక్ ర్యాలీ నడుమ ప్రచారం

చంద్రు తండాలోని గిరిజన మహిళలు అందోల్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వారి సాంప్రదాయ నృత్యాలు చేయగా, ఎమ్మెల్యే వారితో కలిసి నృత్యాలు చేశారు. అనంతరం అక్కడి నుంచి అచ్చన్నపల్లి గ్రామం వరకు అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ బైక్ ర్యాలీ నిర్వహిస్తూ ప్రచారంలో పాల్గొన్నారు. మండలంలోని యువత చంద్రుతండా నుంచి అచ్చన్నపల్లి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అచ్చన్నపల్లి గ్రామంలోని ఎల్లమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే వెంట మండలాధ్యక్షుడు బీఆర్ఎస్ భక్తుల వీరప్ప, ప్రధాన కార్యదర్శి అవినాష్, ఎంపీపీ చింత స్వప్న రవి,ఎంపీటీసీ మోహన్, సర్పంచ్‌లు స్రవంతి సర్దార్, కవిత అశోక్, లావణ్య రెడ్డి, జోగిపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విక్రంగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ యశ్వంత్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు రాజాగౌడ్, జోగిపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు నాయికోటి భాస్కర్, సాయిలు, ఎంపీటీసీలు, నాయకులు జైపాల్ రెడ్డి, ముఖ్తార్, మామిడి సుధాకర్ రెడ్డి, సలీం, సిద్ధయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'నేను కచ్చితంగా ఓటేస్తా'..

- ఓటర్లందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి
- జిల్లాలో వందశాతం ఓటింగ్ జరగాలి
- మెదక్ జిల్లా సాధారణ పరిశీలకుడు పృథ్వీరాజ్



నర్సాపూర్‌లోని బీవీఆర్ఐటీలో స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న పరిశీలకుడు పృథ్వీరాజ్, జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా

నర్సాపూర్, నవంబర్ 18: మెదక్ జిల్లాలో ఓటు హక్కు కలిగిన ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని మెతుకు సీమ సత్తా చాటాలని జిల్లా సాధారణ పరిశీలకుడు పృథ్వీరాజ్ బీపీ అన్నారు. నర్సాపూర్ సమీపంలోని వైపర్ కళాశాలలో శనివారం సాధారణ ఎన్నికలు 2023లో భాగంగా స్వీప్ కార్యక్రమం నిర్వహించారు. ఇం దులో భాగంగా నేను కచ్చితంగా ఓటు వేస్తాను మీరు కూడా ఓటు వేయండి అనే కార్యక్రమంలో జిల్లా సాధారణ పరిశీలకుడు పృథ్వీరాజ్, జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సాధారణ పరిశీలకుడు పృథ్వీరాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలోని 579 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల కమిషన్ గుర్తించిన 13 రకాల గుర్తింపు కార్డులను తమ వెంట తీసుకొని వెళ్లి, సిబ్బందికి సహకరించాలని కోరారు. 80 ఏండ్లు పైబడిన వృద్ధులకు, 40 శాతం అంగవైకల్యం కలిగిన దివ్యాంగులకు భారత ఎన్నికల సంఘం ఇంటి వద్ద నుంచే హోమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించిందన్నారు. అనంతరం సిబ్బంది, అధికారులతో కలిసి ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. స్థానిక బీవీఆర్ఐటీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌ను జిల్లా సాధారణ పరిశీలకుడు పృథ్వీరాజ్, జిల్లా ఎన్నికల అధికారి రాజర్షీ షా పరిశీలించారు.

## చాక్‌పీస్‌పై వరల్డ్ కప్

పెద్దశంకరంపేట, నవంబర్ 18 : క్రికెట్‌పై తనకున్న అభిమానంతో భారత్ ప్రపంచకప్ గెలవాలని చాక్‌పీస్‌పై సూక్ష్మ రూపంలో ప్రపంచ కప్‌ను శనివారం రూపొందించాడు పెద్దశంకరంపేటకు చెందిన అవుసుల శ్రీనివాస్‌చారి. మొదటగా చాక్‌పీస్‌తో బ్యాట్‌ను తయారు చేసి ఆ బ్యాట్‌పై రోహిత్‌శర్మ అని పేరు కూడా రాశాడు. గతంలో సైతం పలుమార్లు సూక్ష్మ రూపాలను తయారు చేసి అందరి మన్ననలు పొందాడు.




సూక్ష్మ రూపంలో తయారు చేసిన వరల్డ్ కప్

## ఓటరు సమాచార స్లిప్పులు అందజేత



ఓటర్‌స్లిప్‌లు అందజేస్తున్న ఎన్నికల అధికారి రాజర్షిషా

మెదక్‌రూరల్, నవంబర్ 18 : సాధారణ ఎన్నికలు నియామావళిలో భాగంగా శనివారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కు ఓటరు సమాచార స్లిప్పులతో పాటు ఓటర్ గైడ్, సీ–విజిల్ కరపత్రాన్ని అందజేశారు. హవేళీ ఘన్‌పూర్ మండలంలోని ఔరంగాబాద్ తండా పరిధిలో ఓటర్ సమాచార స్లిప్పును ఎన్నికల సిబ్బంది అందజేశారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ నారాయణ, సి బ్బంది ఉన్నారు.

## జిల్లా కోర్టు ప్రాంగణంలో 'సైబర్ క్రైమ్ జాగృతి దివస్'



మాట్లాడుతున్న జిల్లా న్యాయమూర్తి లక్ష్మీశారద

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 18 : జిల్లా కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం 'సైబర్ క్రైమ్ జాగృతి దివస్' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయమూర్తి లక్ష్మీశారద ముఖ్య అతిథిగా హాజరై, సైబర్ క్రైమ్ నేరాలు, ఎఫ్ఐఆర్, కేసీ రిజిస్ట్రేషన్, ఫైనాన్సియల్, నాన్ ఫైనాన్సియల్ ప్రాడ్స్, ఇల్లిగల్ సైట్స్ తదితర వాటి గురించి క్లుప్తంగా వివరించారు. అంతకు ముందు సీఎస్‌బీ సీఐ సురేశ్ కుమార్ అన్‌లైన్ మోసాలు, సైబర్ క్రైమ్ కాల్ నంబర్ 1930 గురించి అహగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జితేందర్, న్యాయమూర్తులు రీటా లాల్‌చంద్, పలువురు న్యాయవాదులు, పోలీస్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**KIDNEY STONES**

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం||, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.